# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 02 జులై, 2024 | పేజీలు : 05





సకాలంలో అర్జీలు పరిష్కరించాలి

## మౌలిక సదుపాయాలే గ్రామ స్వరాజ్య లక్ష్యం



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:** పల్లెసీమల్లో మౌళిక సదుపాయాలు పూర్తయిన నాడే నిజమైన గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని గాంధీజి కలలు కన్న ఆ గ్రామ స్వరాజ్యమే గ్రామాల్లో మౌళిక సదుపాయాల రూపకల్పనని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులను ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువ సేత చల్ల శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, చల్ల పాపి రెడ్డి, లావుడ్యా తిరుమల్‌నాయక్, ఈదునూరి సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్‌ఎస్‌యూఐ(డబ్ల్యూ) అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ బిచ్చనాయక్, ఎంపిటిసి వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులతో సమన్వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వా న కాలం మొదలైనందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో సీజనల్ వ్యాధులు, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలుషిత నీరు, కలిషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, కామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తులు వాంతులు, వరోచనాలు సంబవిస్తాయని తద్వారా అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానంగా ఆరు శాఖల అధికారులు గ్రామ స్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో నీటి కులాయిలు వద్ద నీరు నిలవడం, మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షపునీరు నిల్వలు ఉండకుండా దోమలు, ఈగలు ప్రభల కుండా ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని తెలిపారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలలలో నీటి కలుషితమై డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని గ్రామస్థాయిలో ఆశ వర్కర్ల ద్వారా డయేరియా సోకిన వ్యక్తులు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు అలాగే తక్షణమే సమీపంలోని ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఓఆర్ఎస్, జింకు ట్యాబ్లెట్లు వినియోగం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నారాయణరావు, సంక్షేమ అధికారి అవంతిక, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, డీఈఓ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమల్ల సుధాకర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సీనియర్ నాయకులుగా చెప్పుకునే ఎర్రమల్ల సుధాకర్ అసత్య ప్రచారాలు మానుకోవాలని టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి హితవు పలికారు. పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమైన వ్యక్తులు తమ సొంత ఎజెండాతో ముందుకు పోతూ పార్టీ కోసం ఆహోర్నిషలు కష్టపడే వ్యక్తులపై విమర్శలు చేయడం సరియైంది కాదన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ పట్టణ అద్యక్షులు బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణితో కలిసి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. పార్టీ అభ్యర్థుల ఓటమికి ప్రత్యర్దులతో చేతులు కలిపి పార్టీకి ద్రోహం చేసి సొంత వాహనానే దగ్ధం చేసుకునే స్థాయికి దిగజారారన్నారు. అధిష్టానం ఎన్నిసార్లు షోకాజు నోటీసులు ఇచ్చినా మీలో మార్పు రాకపోవడంతో విచారకరమని ఎద్దేవా చేవారు. మిల్లర, మల్లర రాజకీయాలు చేస్తూ పార్టీని బజారుకీడ్చే పని చేస్తే సహించలేది లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులతో చేతులు కలిపిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. షోకాజు నోటీసులపై పూర్తి స్థాయిలో ఎందుకు వివరణ ఇవ్వలేదని మండిపడ్డారు. వాస్తవ విషయాలు తెలియడంతో అధిష్టానం సస్పెండ్ చేస్తుందన్న భయంతోనే సానుభూతి కోసం తన వాహనాన్ని తానే గద్దం చేసకున్నారన్నారు. తన వాహనాన్ని దహం చేశారన్న దానిపై చట్టపరంగా పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ కోరాలి తప్ప పార్టీ నాయకులు చేయించారని విమర్శలు చేయడం సరియైంది కాదన్నారు. నిరాదరమైన ఆరోపనలు చేయడం వలన పార్టీ నాయకులకు చులకన అవుతారని, ఇది పార్టీ వ్యతిరేక కార్యక్రలాపాల కిందకే వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని భ్రష్టుపట్టించే రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు సర్వల నరసింగరావు, మేడ శ్రీనివాస్, సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, రాజుపేట లక్ష్మి నారాయణ, యాదగిరిగౌడ్, బొట్ల నర్సింగరావు, జాఫర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కించారు. ఈ ఏడాది మార్చి 22 నుండి జులై 1వరకు హుండీ ఆదాయం రూ.5 లక్షల 38వేల 234 వచ్చినట్లు ఇఒ కిషన్ రావు తెలిపారు. నోట్ల రూపంలో రూ.5,08,445, నాణెలు రూ29,789, విదేశీ కరెన్సీ 7నోట్లు హుండీ ద్వారా దాయం సమకూరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ సంజీవరెడ్డి, ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్, పూదరి రవీందర్ గౌడ్, పిడిశెట్టి కనుకయ్య, కొంగొండ సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, కొత్తకొండ శ్రీ సరస్వతి సేవా సమితి, గోమాత సేవా సమితి సభ్యులు, హుస్నాబాద్ శ్రీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి



ప్రజాపక్షం/పాలకుర్తి: గ్రామాల అభివృద్ధికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు అన్నారు. సోమవారం మండలంలోని కొండాపురం గ్రామంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, నాయకులు రాఘవరావు, మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య, గుగ్గిళ్ల ఆదినారాయణ, అంజయ్య, శ్రీశైలం, సాయిలు, అనిల్, బాబు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



ప్రజాపక్షం/రఘునాథపల్లి: నూతనంగా లయన్స్‌క్లబ్ ఏర్పడిన సంవత్సరాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి సూచనల మేరకు సోమవారం డాక్టర్స్‌డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి ప్రాంగణంలో మండలంలోని ఆర్ఎంపీ వైద్యులతో పాటు ప్రభుత్వ వైద్యులను సైతం శాలువాతో వారు ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, లయన్స్‌క్లబ్ కోశాధికారి కోళ్ల రాజు, వాయినాల సురేష్, మహ్మద్ రహీం బాషా, ఇమ్మడిశెట్టి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జనగామ జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సందర్భంగా ఓ మహిళా రైతులు పురుగుల మందు తాటి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను పోలీసులు జనగామ ఏరియా హాస్పటల్‌కు తరలించారు. మహిళా ఆత్మహత్యాయత్నాకి భూ సమస్యనే కారణమని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు పరిశీలిస్తే జనగామ జిల్లా నర్మెట మండలానికి చెందిన దేవరపల్లి జ్యోతి చెందికి చెందిన భూమి బిఆర్ఎస్ నాయకుల ఆధీనంలో ఉంది. ఈ సమస్య పరిష్కరించాలని గతం కొన్ని రోజులుగా అధికారుల చుట్టు తిరుగుతుంది. అయినా పరిష్కారం కావడంతో విసుగు చెందిన జ్యోతి సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా కలెక్టరేట్ వద్ద పురుగుల మంద తాగింది. ఇది గుర్తించిన పోలీసులు హుటాహుటిన హాస్పటల్‌కు తరలించారు. జ్యోతికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన జ్యోతి భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు.

# మెజారిటీ రైతుల అభిప్రాయమే ప్రభుత్వ నిర్ణయం

## జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు




ప్రజాపక్షం/ఆత్మకూరు: రాష్ట్రంలోని సహకార సంఘాలలోని సభ్యుల,రైతుల మెజారిటి అభిప్రాయమే రాష్ట్ర ప్రభుత్వం పరిగణయలోకి తీసుకుని రైతు బందు ఆమోదం తెలుపుతుందని జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభను పిఏసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీఓ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆయా గ్రామాల నుండి వచ్చిన రైతులు తెలిపిన అభిప్రాయాలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకపోతానన్నారు. రైతులకు అన్ని అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చూస్తామని భరోసా ఇచ్చారు. నీరుకుళ్ల, పెంచికలపేట,కటాక్షపూర్, ఔజ్ బుజుర్గ ,కమారం,బ్రాహ్మణపల్లి, దేశాయిపల్లి, నందిగామ గ్రామాల నుండి 112 రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పలువురు రైతులు మాట్లాడుతూ 5 ఎకరాల వరకు ఉన్న చిన్న, సన్నకారు రైతులతోపాటు కౌలు రైతులకు రైతు బంధు పథకాన్ని అందచేయాలన్నారు. రైతులందరికీ సబ్సిడీ ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీపై విత్తనాలు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి విజయ భాస్కర్‌రెడ్డి, పిఏసిఎస్ సీఈఓ ఓదెల లక్ష్మయ్య, ఏఈఓ మానస, సొసైటీ డైరెక్టర్లు ఉడుత రాజేందర్, ముత్యాల రవి, అర్షం అహల్య, పిట్టల సూరయ్య,కోడూరు రమేశ్,ముదిగిరి కవిత,తోట చంద్రశేఖర్,బాలక్రిష్ణ, సరోజన, తోట కుమారస్వామి,జిల్లెపల్లి సుధాకర్,సొసైటి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని పున:ప్రతిష్టాపన చేస్తా

## ప్రజాపక్షం ఎఫెక్ట్



ప్రజాపక్షం/వేలేరు : భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సుభాష్‌చంద్రబోస్ భారతదేశానికి స్వాతంత్ర్యం గాంధేయవాదంతో స్వాతంత్ర్యం రాదని సాయుధ పోరాటంద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం సాధింవచ్చునని ఆధిశగా అడుగులు వేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధింపజేసిన మహాను భావుని విగ్రహంను డబుల్ రోడ్డు నిర్మాణంలో బాగంగా తీసి మూలకు పడవేసినారనే ''ప్రజాపక్షం'' వార్తా కథనానికి స్పందించిన ఉమ్మడి ధర్మసాగర్,వేలేరు మండలాల మాజీజడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు భారతదేశ ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు,సాయుధ పోరాటపటిమ కలిగిన మహానుభావుడు సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి వేలేరు గ్రామపంచాయితీ కార్యలయం అధికారులు అనుమతులు ఇస్తే ఆమహానుభావుని విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేస్తానని అన్నారు , భారతదేశంను బ్రిటిష్ వారు కొన్ని వందల సంవత్సరాలుగా పరిపాలన చేస్తూ భారతదేశ సంపదను కొల్లగొడుతూ ఎన్నో అరాచకాలు ఆక్రుత్యాలు చేస్తుంటే కొంత మంది స్వాతంత్ర్య సమరయోధులు గాంధేవాదులు అహింసాపద్ధతి ద్వారనే స్వాతంత్రయం సిద్ధిస్తుందని గాంధేయదాన్ని అనుసరిస్తుంటే సుభాష్‌చంద్రబోస్ అహింసా పద్దతిలో భారతదేశానికి స్వాతంత్ర్యం రాదని సాయుధ పోరాటమే శరణ్యమని ( ఆల్ ఇండియా యూత్ లీగ్ )అనే రాజకీయ పార్టీని స్థాపించి భారతీయ సైన్నాన్ని ఏర్పరచి బ్రిటిష్‌వారితో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం కోసం క్రుషిచేసిన మహానుభావుని విగ్రహాన్ని పున:ప్రతిష్టించడం నాఅద్రుష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

### గ్రామపంచాయితీ కార్యదర్శి వివరణ మేరకు

గ్రామపంచాయితీ కార్యదర్శి రవి కుమార్ వివరాల ప్రకారం గత కొద్దిరోజుల క్రితం వేలేరు మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు జరిగిన క్రమంలో సంబందిత రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో బాగంగా సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని తీసి ఒక ప్రక్కకు పెట్టడం జరిగిందని ఈప్రాంతం జంక్షన్ అవుతుందో లేదో తెలియదు కనుక రోడ్డు నిబందనలమేరకు ఎవ్వరైనా సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని పున:ప్రతిష్టాపన చేస్తానంటే గ్రామ పంచాతీకార్యాలయం నుండి అనుమతులు ఇవ్వడం జరుగతుందని అన్నారు.

# దేవాలయ నిర్మాణానికి సహకారం అందించాలి



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : హన్మకొండ అశోక కాలనీ గాంధీ సెంటర్ సమీపంలో శ్రీరామ మందిరం నిర్మాణానికి సహకారం అందించాలని కాలనీ కమిటి ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. ఈ మేరకు స్థానిక కల్యాణ ఫంక్షన్ హాల్‌లో అశోక కాలనీ బందు మిత్రుల సమావేశం చింతా శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగగా సమావేశానికి 300 మంది కాలనీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటి గౌరవ అధ్యక్షులు వెంకట రాజారెడ్డి ముఖ్య అతిథిగా హజరై కాగా కాలనీ అభివృద్ధి కమిటి అధ్యక్షులు సోమేశ్వరరావు, కార్యదర్శి నర్సి రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, దేవాలయ కమిటి కార్యదర్శి కృష్ణా రెడ్డి, కోశాధికారి సుధాకర్ స్వామి తదతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న సభ్యులు మందిరం నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే దేవాలయ కమిటి గౌరవ అధ్యక్షులు వెంకట రాజారెడ్డి నాలుగు లక్షల విరాళాన్ని చెక్ ద్వారా అందించారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాంటించే అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి సందాని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా టాటా మ్యాజిక్ లో ఆటోలల్లో విద్యార్థుల తరలింపుకై ప్రోత్సహించొద్దని పేర్కొన్నారు. కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే విధుల్లో చేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్, స్కూల్ బస్సు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించే లేదని ఆయన స్పష్టం చేశారు. స్కూల్ బస్సులకు ఏలాంటి ప్రమాదాలు జరిగినా డ్రైవర్, సంబంధిత యాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కును కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాల యజమానులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న మహిళకు జరిమానా



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: గత నెల 24న నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తున్న నలుగురు మహిళలకు 1లక్ష 80వేల జరిమానా విధించగా మరో మహిళ సరోజన పరారీలో ఉండటంతో సోమవారం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఎక్సైజ్ సిఐ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని వడ్డెర కాలనీలో రెండు వారం క్రితం నాటు సారా కాస్తున్నారనే పక్కా సమాచారంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీ సమాగ్రి స్వాధీనం చేసుకుని లక్ష్మి, స్వరూప, రేణుక, కొమురమ్మలను పట్టుకుని కేసు నమోదు చేసారు. పరారీలో ఉన్న మహిళ వల్లెపు సరోజనను భీమదేవరపల్లి డిప్యూటీ తహసీల్దార్ దరావత్ సూర్య ఎదుట బైండోవర్ చేసి రూ. 45వేలు జరిమానా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్, ఛార్టర్ అకౌంటెంట్‌కు సన్మానం




ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ నగరంలోని 29వ డివిజన్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో డాక్టర్, ఛార్టర్ అకౌంటెంట్‌కు ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిట్ట యాదగిరి ఆయుర్వేద వైద్యశాలలో గత 30 ఏళ్ల నుంచి రోగులకు సేవలందిస్తూ ఇప్పటికీ వైద్య వృత్తి కొనసాగిస్తూ ఎంతో మందికి వైద్యం చేస్తున్న సందర్భంగా ట్రస్ట్ సన్మానం చేశారు. ప్రముఖ ఛార్టర్ అకౌంటెంట్ త్రిపురనేని గోపీచంద్‌ని ఛార్టర్ అకౌంటెంట్ డే సందర్భంగా ఘనంగా సన్మానించారు. గత 30 ఏళ్ల నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ట్రస్టీతో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, మిట్టపల్లి సమ్మయ్య, రాజేష్, ప్రకాష్, రమ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# 4న దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/జనగామటౌన్: గ్రామగ్రామాన జులై 4వ తేదీన దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. సోమవారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటి జిల్లా కేంద్రంలోని బీరప్ప గుడి ఆవరణలో జిలా అధ్యక్షులు మోటె దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరుగగా రమేష్ హాజరై మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రతి గ్రామంలో జులై 4వ తేదీన నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండ వెంకటయ్య, మేకల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, జనగామ పట్టణ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, ఇంటె శ్రీనివాస్, బొల్ల రాజు, కేమిడి ఉపేందర్, రేవిల్లి రాంచంద్రం, పాల్గొన్నారు.

# డిసిపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ఇటీవల జరిగిన బదిలీల్లో జనగామకు వచ్చిన డిసిపి రాజ మహేంద్రనాయక్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. సోమవారం డిసిపిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిసిపిని కలిసిన వారిలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, సేవాదల్ రాష్ట కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు మేడ శ్రీనివాస్, నర్సింగరావు, మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ రాంచందర్, అడ్వకేట్ ఆలేటి సిద్ధిరాములు, జాయ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన రైతులు



**ప్రజాపక్షం/రాయపర్తి :** రాయపర్తి మండలానికి చెందిన రైతులు సోమవారం రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని దమ్మపేట అశ్వారావుపేట లలో గల ఆయిల్ పామ్ తోటలను రైతులు సందర్శించారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి ఆర్.శ్రీనివాస్ రావు ,రామ్చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ జీఎం సతీష్ డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు దేవరాజు, రిషి, ప్రణయ్ అఖిల్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల పరిధి లోని పస్రా గ్రామానికి చెందిన ఎర్రవెల్లి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని సిపిఎం పార్టీ గోవిందరావు పేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు రాజు, స్వరూపకు రూ.20వేల నగదును అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి మాట్లాడుతూ శంకరయ్య మృతి బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు చిట్టిబాబు రాజేష్, మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, నాయకులు అంబాల పోషాలు, మురళి, సూర్యనారాయణ, పల్లపు రాజు, ఆదిరెడ్డి, ధర్మారెడ్డి, బ్రహ్మచారి, కొండయ్య, ఐలయ్య, మోహన్‌రెడ్డి, బుర్ర శ్రీను, అశోక్, గణేష్, రాజేశ్వరి, శారద, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆత్మహత్య యత్నానికి సిఎం బాధ్యత వహించాలి

మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం / నల్ల-బెల్లి :** భద్రాద్రి కొత్తగూడ జిల్లా అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి పాల్పడి హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పని ఒత్తిడి ,పోలీసు ఉన్నత అధికారుల వేధింపులతో శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి పాల్పడినారని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహించాలన్నారు. దళిత నాయకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క జిల్లాలో దళిత ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టడం పట్ల రాష్ట్రంలో పరిస్థితులు విషమించాయని అన్నారు . రాష్ట్రంలో భాగస్వాములైన ఉద్యోగులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజానీకానికి ఏముంటుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎండిఆర్ చట్టం చేసింది బిజెపి, బిఆర్ఎస్

**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణి బొగ్గు బ్లాకుల తో పాటు దేశంలో 60 బ్లాకుల వేలం ప్రకటన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య భవన్‌లో అన్ని కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్ బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ 2015లో బిజెపి అధికారంలోకి రాగానే బొగ్గు గనుల ఎంఎండిఆర్ చట్టాన్ని పార్లమెంట్‌లో పెట్టారని అన్నారు.అప్పుడే బిజెపి బిఆర్ఎస్ సహకారంతో ఆ బిల్ ఆమోదం పొందిందని వివరించారు.ఆతరువాత 9 సార్లు వేలం వేస్తే సుమారు 300 బ్లాకులు పోగా 2021 వేలంలో సింగరేణి బ్లాక్‌లైన ఇల్లందులో కోయగూడెం3,సత్తుపల్లిలో బ్లాక్ 3,బిఆర్ఎస్ సహకారంతో అరబిందో ఫార్మ,అవంతిక కంపెనిలు దక్కించుకున్నాయన్నారు.బిజెపి మూడవ సారి అధికారంలోకి రాగానే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ఇవ్వడంతో ఆయన హైదరాబాద్‌లోనే వేలం పాట పెట్టాడని ఆరోపించారు.అందులో భాగంగానే శ్రావణ పల్లి బ్లాకును వేలంపెట్టడం జరిగిందని విమర్శించారు. ఈలాంటి బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై అన్ని యూనియన్లు కలసికట్టు రంగంలోకి దిగాలని అందులో భాగానే పిలుపునిచ్చారు.ఈనెల 5న కలెక్టరేట్, 10న జీఎం,17న సింగరేణి భవనం ముందు దర్నాలు నిర్వహించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని రాజ్‌కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రభుత్వా ఆసుపత్రి లోనే నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని వర్ధన్నపేట ప్రభుత్వా ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ నరసింహ స్వామి అన్నారు. సోమవారం డాక్టర్ డే సందర్భంగా ప్రభుత్వా ఆసుపత్రి లో కేక్ కటచేసి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లను శాలువాతో సర్కరించారు. ఈ సందర్భంగా సూపర్ డెంట్ డాక్టర్ నరసింహ స్వామి మాట్లాడుతూ డిసిహెచ్ గోపాల్, వైద్యా అధికారుల ఆదేశాల మేరకు ప్రభు త్వా ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుంది ప్రైవేట్ ఆసుపత్రిలకు దిటుగా ప్రభుత్వా ఆసుపత్రిలో వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ డాక్టర్స్ గా ప్రశంషా పాత్రలు జిల్లా వైద్యా అధికారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారాణి గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే అందుకె డాక్టర్ లు వున్నారని వారిబాధ్యతలను గుర్తు చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఉంటూ జీవనం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ డాక్టర్స్ విజయ్ కుమార్, సారంగపాని, సిబంది తదితరులు పాల్గొన్నారు.

# వెలిసిన మావోయిస్టుల పోస్టర్లు

సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏజెన్సీ గ్రామీణ అటవి ప్రాంతాలలో ప్రజలు అజ్ఞాత మావోయిస్టులకు ఎవరు కూడా సహకరించవద్దంటూ మావోయిస్టుల వివరాలతో వాల్ పోస్టర్లు కరపత్రాలను ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రధాన కూడలిలలో ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్, వాల్ పోస్టర్లను అంటించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్ పోస్టర్లో ఉన్న వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసు వారికి నేరుగా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమాచారం తెలియజేసిన వారికి పోస్టర్లో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు. ప్రజల అందరి మధ్యలో ప్రజా జీవనములోకి వచ్చి, ప్రజా సమస్యలపై చట్టబద్ధంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలని అన్నారు. ఫోన్ నెంబర్.8712670100 ములుగు ఎస్పీ, శబరీష్ 8712670104 ఏటూరు నాగారం ఏఎస్పీ, 8712670113 సిఐ అనుముల శ్రీనివాస్, 8712670090. ఎస్సై ఎస్ కే తాజుద్దీన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరుతో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

అయోమయంలో కార్యకర్తలు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** వెంకటాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు నడుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకే వెంకటాపూర్ మండలంలో వర్గపోరు జరగడం వలన మండలంలో ఉన్న కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. ఇంతకుముందు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో వెంకటాపూర్ మండలంలో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మండల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిలో ముందుంటుందని అలాగే ములుగు నియోజకవర్గానికి అభివృద్ధి చేసే మంత్రి సీతక్క ఉన్నదని అందరూ అనుకున్నారు. కానీ మంత్రికి తెలవకుండానే మండలంలో కాంగ్రెస్ వర్గపోరు జరుగుతుందని సమాచారం. కరోనా కష్టం కాలంలో ఎంఎల్ఎగా సీతక్క ఉన్నప్పుడు ప్రతి గ్రామానికి తిరిగి సీతక్క నిరుపేద కుటుంబాలను అందరిని కలిసిన విషయం విధితమే. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పదవి బాధ్యతలు ఇవ్వడం వలన ములుగు నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు. కానీ మండలంలో కాంగ్రెస్ వర్గ పోరు రావడం వలన రాబోయే స్థానిక ఎన్నికలలో ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశం రాదేమోనని తెలుస్తుంది. కానీ మంత్రి సీతక్కకు తెలవకుండానే కొంత మంది భూమి పంచాయతీలు, పోలీస్‌స్టేషన్‌లో పంచాయతీలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తయారు చేస్తున్నట్లు సమాచారం. ఇది చూసిన కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. సీనియర్ నాయకులు అయ్యిండి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తయారు చేస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు. వర్గపోరు అవసరం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే స్థానిక ఎన్నికలలో విజయం సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క వెంకటాపూర్ మండలంలో వర్గపోరు లేకుండా నాయకుల మధ్య ఐక్యమత్యం ఉండే విధంగా చేయాలని కార్యకర్తలు అంటున్నారు.

# కొడకండ్ల మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది

నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కొడ-కండ్ల:** కొడకండ్ల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత మాదేనని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన మండలంలో ఉన్న గ్రామాల ప్రధాన సమస్యల పరిష్కార అభివృద్ధిపై సమీక్ష నిర్వహించగా ఝాన్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో మెరుగైన విద్య, వైద్యం అందిస్తామన్నారు. అలాగే చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి కావస్తున్నాయని త్వరలోనే కాల్వల ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మత్తడి మరమ్మత్తులు, అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడాప్రాంగణం, కొడకండ్ల సబ్‌రిజిస్టర్ ఆఫీస్ పునరుద్ధారణ పనులు, హెల్త్‌సెంటర్ స్థలపరిశీలన, సెంట్రల్ లైటింగ్ పనులను, ఇతర పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 16 దరఖాస్తులు



**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పగద్భందీగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా మొదటి వారంలోనే తహశీల్ కార్యాలయానికి వచ్చి 16 మంది దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్నట్లు స్థానిక తహశీల్దార్ ఖాజా మోహియోద్దీన్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం మండల కేంద్రం లోని తహశీల్ కార్యాలయంలో ప్రజావాణి కా ర్యక్రమాన్ని నిర్వహించగా 16 మంది భూ సమస్యలపై దరఖాస్తులు చే సుకున్నట్లు దరఖాస్తు చేసిన లబ్దిదారుల వివరాలను వారం రోజులు పరిశీలించి పరిష్కా రానికి కృషి చేస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ భాస్కర్ల రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ దినోత్సవం

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి :** సోమవారం రోజు మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు 22వ వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న డి అజయ్ సారథి రెడ్డి పి నీరజారెడ్డి ధర్మన్న లు మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా పిల్లలు గర్భిణీ స్త్రీలు అనారోగ్యం బారిన పడకుండా పౌష్టికాహారం మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం తీసుకొని తగు జాగ్రత్తలు పాటిం చాలు అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు బాలామృతం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నర్మదా, శివకుమార్, అశ్విని, సుశీల, వరలక్ష్మి, మహేశ్వరి, సుజాత, సుకన్య, వెంకటేశ్వర్లు, సరిత, శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా చేపలు పట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మండలంలోని గోపలగిరి గ్రామ చెరువులో అక్రమంగా చేపలు పట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని చెర్లపాలెం మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విద్యుత్ షాక్‌తో చెరువులో చేపలను పట్టి విక్రయించుకుంటున్నారని, అట్టి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి విషయమై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ మండల అధ్యక్షులు కొత్తూరి రమేష్, పులుగుజ్జ మహేష్, రామచంద్రు, హరికిషన్, శేఖర్, పూర్ణ చందర్, ఉప్పలయ్య, మల్లయ్య, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు చేసే రైతులకే రైతు భరోసా




**ప్రజాపక్షం/పాపన్నపేట :** బీడు భూములకు కాకుండా పంట సాగు చేసే రైతులకే రైతు భరోసా ఇవ్వాలని అన్నదాతలు అభిప్రాయం వెల్లడించారు. సోమవారం పాపన్నపేట సొసైటీ పరిధిలోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతు భరోసా పథకముపై అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, సొసైటీ చైర్మన్ మల్లేశం గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కింద పెట్టుబడి సాయం సాగు చేసే రైతులందరికీ పది ఎకరాల వరకే పథకం వర్తింపచేయాలని కోరారు. 50 వేలకు పైగా ప్రభుత్వ జీతం తీసుకునే వారికి రైతు భరోసా ఇవ్వొద్దన్నారు. పెట్టుబడి సాయం సకాలంలో రైతుకు అందేలా చూడాలన్నారు. కాగా మరి కొంత మంది రైతులు ప్రతి రైతుకు ఇవ్వాలన్నారు. ఈ అభిప్రాయ వివరాలని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని డీఏఓ తెలిపారు. ఏఓ నాగం కృష్ణ, కో ఆప్షన్ గౌస్, ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, బా పిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దుర్గయ్య, మల్లేశం, నాయకులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే సంకల్పం

### జెడ్‌పిటిసి పంజ విజయ్ కుమార్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ నియోజకవర్గ అభివృద్ధే నా సంకల్పమని, సమస్యలపై ప్రతిక్షణం నా గొంతు వినిపిస్తానన్ని, కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానాని బీజేపీ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్, నిజాంపేట్ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ అన్నారు. గత ఐదు రోజులుగా ఢిల్లీలో ఉంటూ మన బీజేపీ ముఖ్య నాయకులైన బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్, గారితో సహా పలువురు ముఖ్య నాయకులతో ఆయన మెదక్ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. వాటిని త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పదవులు ముఖ్యం కాదని ఆయన తెలిపారు. మెదక్ నియోజకవర్గ కార్యకర్తలకు, ప్రజలకు తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న స్వయంగా తనకు గాని, లేక మెదక్ పట్టణంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలోగాని తెలియజేయవచ్చని వివరించారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు జె. శంకర్ గౌడ్, భారత్ కుమార్ లు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో స్వీపర్‌గా పని చేస్తున్న హాబ్సిపూర్ గ్రామానికి చెందిన మౌలానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దుబ్బాక సివిల్ క్లబ్ అధ్యక్షుడు ఎర్రగుంట ప్రసాద్ మృతురాలి కుటుంబసభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయంను అందజేశారు. సివిల్ క్లబ్ కమిటీని దుబ్బాక సీఐ శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో బింగి ప్రభాకర్, రొట్టె రాజమౌళి, ఆలేటి చంద్రమౌళి, బాల్‌రెడ్డి, స్వర్గం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆదివాసుల సాగు భూమికి హక్కు కల్పించాలి

### జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** షెడ్యూల్డ్ ఏరియాలో రాజ్యాంగ బద్ధమైన ఆదివాసీ సాగు చేస్తునన భూమికి హక్కు పత్రాలు కల్పించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలోని ట్రైబల్ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని వివరించారు. వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామ పరిధిలో గల కొమరం భీం కాలనీ ఆదివాసులు గత కొన్ని సంవత్సరాలుగా కొంత ప్రభుత్వ భూమిని చెట్టు చేమ కొట్టుకొని చదును చేస్తున్నట్టే అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై నాన్ ట్రైబల్‌కు ధారాదత్తం చేసే పయత్నం చేస్తున్నారని తెలిపారు. వెంకటాపురం మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న ఏ అధికారి కూడా స్పందించడం లేదు, కానీ ఆదివాసీ కొంత భూమిని సాగు చేస్తున్నట్లే గిరిజనేతరులు అధికారులు అడ్డుపడుతున్నారని తెలిపారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అధికారం కలిగిన ఐటిడిఏలను రాజకీయ జోక్యం లేకుండా ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా బలోపేతం చేయాలన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీ భూ సమస్యలపైన సానుకూలంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా ఈ సమస్య త్వరలో పరిష్కారానికి ఐటిడిఏ నుండి అధికారులను నియమిస్తామని పూర్తి విచారణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది

### డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. సోమవారం డాక్టర్ దినోత్సవ సంవత్సరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్‌లో కార్యాలయ సిబ్బంది డాక్టర్‌లను శాలువాలు, బొకెలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైందని, దీనిని వ్యాపారంగా కాకుండా మానవత్వముగా పని చేసే వైద్యులు ప్రజలలో మరోదేవుళ్లుగా నిలవాలన్నారు. వైద్య వృత్తిలో నిరంతరం కొత్త మెలకువలు తెలుసుకోని అత్యధిక వైద్యసేవలు అందించడం ముఖ్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్లి అవసరమైన వారికి పరీక్షలు, చికిత్సలు సేవలు అందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరు కూడా సమన్వయంతో పనిచేయడం వల్ల ప్రజలు ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా వృత్తిని గౌరవంగా బావించి సేవలందించాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధర్‌సింగ్, డిప్యూటీ డాక్టర్ గోపాలరావు, ప్రకాశ్, డిప్యూటి డెమో అనిల్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్ బత్తిని సుదర్శన్‌గౌడ్, సిబ్బంది రజనీకాంత్, రాధిక అర్చన, సునీత, నితిన్‌రెడ్డి, సంజీవ్, వెంకటేశ్వర్లు, అంజద్, సృజన, సుధారాణి, షమీం, శోభ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా పంట రుణం అందజేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పై అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిఓ కరుణ, మండల వ్యవసాయఅధికారి రాజ్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా అమలుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 5 నుండి10 ఎకరాల లోపు వ్యవసాయం ఉన్న రైతులు, వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని, రైతు బంధు ఇవ్వాలని ఇన్కమ్ టాక్స్ సంబంధం లేకుండా చిన్న సన్నకారి రైతులకు కూడా సకాలంలో రైతు భరోసా అందించాలని తీర్మానం చేశారు. 2018 కాకుండా16 17 సంవత్సరానికి కూడా పరిగణలోకి తీసుకొని రుణమాఫీ చేయాలని తీర్మానించారు. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒంటరుణం మాఫీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కావేరి, సీఈవోలు శోభారాణి, సొసైటీ డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యం, మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ, రైతులుమావురం రాజు, వై.వెంకటేశం, చిన్న అంజ గౌడ్ పాల్గొన్నారు.

## లారీ ఓనర్ యూనియన్ ప్రారంభం



**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండల కేంద్రంలో లారీ అసోసియేషన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, కొల్చారం మండలంలో లారీ యజమానులు ఏకమై లారీ అసోసియేషన్ ఏర్పడడం సంతోషకరమైన విషయమని లారీ అసోసియేషన్ రైతులకు, రైస్ మిల్లర్లకు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తూ సకాలంలో అందుబాటులో ఉండాలని భేదాభిప్రాయాలు లేకుండా ఏకతాటి నిర్ణయంతో ముందుకు వెళ్లాలని సూచించారు లారీ యజమానులు ఏకం చేయటంలో ముఖ్యపాత్ర వహించిన నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అభినందించారు. అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్, (గజిని) మాట్లాడుతూ కొల్చారం మండలంలో లిక్కర్ గోదాం మాత్రమే ఉండేదని ప్రస్తుతం రెండు పారాబాయిల్డ్ రైస్ మిల్లు కూడా ఏర్పడడంతో లారీ యజమానులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. మునుముందు రోజుల్లో లారీ అసోసియేషన్ మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయిపారా, బాయిల్డ్ రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ధనరాజ్, నర్సింలు, గోపాల్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు అక్రమ్, మహేష్ జనరల్ సెక్రెటరీ, సహాయ కార్యదర్శి రమేష్ కోశాధికారి శ్రీనివాస్ సభ్యులు, శేఖర్, కుమార్, మల్లేష్, గణేష్, భూమేష్, యాదగిరి, రమేష్, శ్రీహరి, నర్సింలు, రమేష్ గౌడ్, ఏగొండ, యాదగిరి, కృష్ణ ఉమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యల వల్ల మల్లంపల్లి మండల ఏర్పాటు ఆలస్యం

### జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుందని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆగష్టు 23న గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 331/2023 ద్వారా జారీ చేశారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడానికి శాయంపేట మండలంలోని కొన్ని గ్రామాలు అభ్యంతరాలు తెలపడంతో మండల ఏర్పాటు ఆలస్యం అవుతుందని, అదే విధంగా ములుగు మున్సిపాలిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జిపిలను విలీనం చేస్తూ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఉందని ఆయన తెలిపారు. ఈ సమస్యలపై ఉన్నత అధికారుల దృష్టికి, స్థానిక మంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సెలూన్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ రాధిక థియేటర్ గల్లీలోకి ఎలకంటి రోషన్ నూతన సెలూన్, బ్యూటీ పార్లర్ వర్క్‌షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై షాప్‌ను తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎంఎల్‌ఏ నన్నపనేని నరేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు టి రమేష్ బాబు, ఎలకంటి సతీష్, కూచన రమేష్, పోలేపాక విజయ్, రాజేందర్ చారి, సింగరపు రమేష్, మామిడాల బాలు, 26వ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 199091 సంవత్సరానికి 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినులందరూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నర్సంపేటలోని పద్మశాలీ గార్డెన్‌లో సోమవారం ఏర్పాటుచేశారు. 33 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసుకున్నటువంటి ఆత్మీయ సమ్మేళానికి వివిధ ప్రాంతానికి చెందిన సుమారు 50మంది స్నేహితులు విచ్చేసి ఆనందంగా గడిపారు. అలనాటి స్మృతులను గుర్తు చేసుకోని ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనప్రేమి అవార్డు గ్రహీత గోకరామస్వామి హాజరుకాగా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోక రామస్వామికి మొక్కను బహుకరించారు. ఈకార్యక్రమంలో శింగిరికొండ రజని, ఉమా, మీనా, ఆకుల రమాదేవి, మంజూల, సునీత, భాగ్య, రేణుక, అనిత, సుజాత, శ్రీలత, గోక కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా రాజు గౌడ్




**ప్రజాపక్షం/ కొమురవెల్లిః** కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఎల్ రాజు గౌడ్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా పోలీస్ కమిషనర్ బి అనురాధ, అడిషనల్ డీసీపీ యస్ మల్లారెడ్డిలను కలిసి పూల మొక్కను అందజేశారు.అనంతరం ఆమె అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పై ప్రతేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్ష ణకు పాటుపడాలని ఎంపిటీసీ దేవమ్మ, ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ అన్నారు. మండలంలోని కంటాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పెంచినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని, మొక్కలను నాటితేనే అడవుల శాతం పెరుగుతుందని, తద్వారా వానలు సంవృద్ధిగా పడి వాతావరణ సమతల్యత ఏర్పడు తుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెంచాలన్నారు. ఈకార్యక్ర మంలో పంచాయతి కార్యదర్శి చెరకు మౌనిక, బొమ్మకంటి కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకం వుడ్ రిసార్ట్స ప్రారంభం

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** సురక్ష ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో ఏకం వుడ్ రిసార్ట్స్‌ను సురక్ష ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ఛైర్మన్ కరుణాకర్ సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. సురక్ష ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో కొనుగోలు చేసిన కస్టమర్లు, మార్కెటింగ్ అసోసియేట్ సభ్యులు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞ తలు, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సురక్ష ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమ ర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురక్ష ఇన్‌ఫ్రా ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ వినూతన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్రట్ కుమార్, డైరెక్టర్లు ఆనందరెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్‌చారి, మర్రి వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు డైరె క్టర్ రాజరత్నం, కొల్లూరి చీఫ్ అడ్వైయిజర్స్, సీని యర్ డైరెక్టర్లు, డైర్‌క్టర్ ఆఫ్ మార్కెటింగ్, మార్కె టింగ్ అసోసియేట్, అడ్మిన్ స్టాఫ్ కస్టమర్లు తదిత రులు పాల్గొన్నారు.



# లచ్చపేటను గ్రామ పంచాయతీగా పునరుద్ధరణ చేయాలి



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లోని లచ్చపేట వార్డును మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచాయతీగా (పునరుద్దరణ)ఏర్పాటు చేయా లని లచ్చపేట ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య, నందాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమ వారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌ దరికి వినతిపత్రం అందజేశారు. దుబ్బాక మున్సిపాలిటీ లో లచ్చపేట వార్డుకు విలినీమై నాటి నుంచి నేటి వరకు అభివద్దిలో వెనుకబాటుకు గురైందని వారు పేర్కొ న్నారు. అధిక పన్నుల భారంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేద ప్రజల సమస్యల సత్వర పరిష్కారంకోసం లచ్చపేట ను మున్సిపాలిటో నుండి తొలగించి గ్రామ పంచాయతీగా పనరుద్దరణ చేయాలని అధికారులను కోరారు. ఉపాధి హామి పనులు లేక గ్రామ ప్రజలు ఉపాధి కరువై తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని అధికారుల దష్టికి తీసుకుపోయారు. కార్యక్ర మంలో ఆస రవి, మలేషియా శ్రీనివాస్, అంజాగౌడ్, వంజరి అనిల్, కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కారుకు నిప్ప

## జిల్లా అధ్యక్షుడిపై ఆరోపనలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ మాజీ ఛైర్మన్ ఎర్రమల్ల సుదాక ర్‌కు చెందిన బ్రీజా కారుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. తన ఇంటి వద్ద నిలిపి ఉన్న కారుకు అర్ధ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా ఆయన మాత్రం సొంత పార్టీలోని ప్రత్యర్దులే ఈ పనిచేశారని ఆరోపించారు. కాగా సుదాకర్ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు, స్థాని కుల కథనం ప్రకారం ఎర్రమల్ల సుధాకర్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని వీవర్స్ కాలని చిన్న మోరి వైపుకు వెల్లె దారిలో మసీదు ముందు తన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఎప్పటి లాగే ఆదివారం రాత్రి టిఎస్ 27 బి 4500 నెంబర్ గల సొంత కారు



ఇంటి ముందు నిలిపి నిద్రిస్తున్న సమయంలో ఎవరో నిప్పు పెట్టారు. మద్యలో భారీ శబ్దం రావడంతో పక్క వారు నిద్రలేపగా మంటల్ని ఆర్పారు. అప్పటికే ముందు, వెనకబాగం కొంత కాలిపోయింది. ఈ విషమై ఎర్రమల్ల సుదాకర్ మాట్లాడుతూ సొంత పార్టీలో రాజ కీయ కక్షల వన జరిగిందిగా భావిస్తున్నానన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొలేని ప్రత్యర్థులు ఇలాంటి చర్యలకు ఒడిగట్టారన్నారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం వద్ద జనగామలో జరు గుతున్న కక్ష సాధింపు రాజకీయాలు వివరిస్తానన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** స్నేహితులంటే విందులు వినో దాలు శికారులకే కాదు ఆపదలో ఉన్న తోటి మిత్రునికి అండగా నిలబడదామని ముందుకొచ్చారు. మండల కేంద్రమైన కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 98 బ్యాచికి చెందిన విద్యార్థులు తమ పదవ తర గతి స్నేహితుడు కౌడిపల్లి గ్రామానికి చెందిన శంకర్ గత కొన్ని రోజులుగా లివర్ ( కాలే) సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న10 తరగతి క్లాస్మేట్స్ తమ వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారంతో మిత్రులందరు కలసి అమౌంట్ జమచేసి సోమవారం కౌడిపల్లిలో శంకర్ నివాసంలో మిత్రులు కలిసి ఆరోగ్య విషయంపై చర్చించి కాసేపు సరదాగా గడిపి 30 వేల రూపాయల నగదును అందజేశారు. గత ఆరోనెల క్రితం 76 వేల రూపాయలను అందరూ కలిసి అందజే శారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి , అవసరమైతే తమకు తోచిన సహాయాన్ని మరల అందజే స్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ లక్ష రూపాయల వరకు సహాయం చేయడం జరిగిందని ఇంకా అవసర మైతే మరల సహాయం అందిస్తామని స్నేహితులు కలిసి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడ శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్, మహేందర్, గుప్తా, రాయగిరి, రవి గౌడ్, జె.ఆంజనేయులు, ప్రేమేష్ గౌడ్, యాధులు, సుధాకర్, మనోహర్ గౌడ్, ఏకబాల్, పాల్గొన్నారు.



# నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

## సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్

**ప్రజాపక్షం/సిద్దిపేట జిల్లా ప్రతినిధి :** నాయిబ్రాహ్మ ణులు రాజకీయంగా ఎదగాలని, అయితే రాజకీయాల కోసం సంఘీయులలని కొందరు వ్యక్తులు మోసం చేస్తూ పబం గడుపుకుంటున్నారని అలా చేయొద్దు అని, అందుకనే రాష్ట్ర నాయకత్వాలతో సంబందం లేకుండా మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో స్వతం త్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం పూర్తి చేసి న్నట్లు సిద్దిపేట జిల్లా నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరెందర్, ప్రధాన కార్య దర్శి కొండూరి సతీష్ కుమార్‌లు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావే షంలో వారు మాట్లాడుతూ... రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ... మైనారిటీలోకి పడిపోతున్న తమ నాయి బ్రాహ్మణ కులస్తులను ఆదుకోవడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం అందిస్తున్న, తమ మంగళి కులస్తులు మాత్రం మైనార్టీలోకి (రోజురో జుకు కుంటుపడుతున్నారు.) పడిపోతున్నారని వారి అభ్యునతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరే షన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుంబానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబానికి 2 లక్ష రూపాయల 100 శాతం సబ్సిడితో అందించాలని అన్నారు. వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయి బ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు జడుపుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఉధ్యోగాలలో అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలుగా, ఎఎన్‌ఎంతో పాటుగా పలు ఉధ్యోగాలలో తమ నాయి బ్రహ్మణ మహిళలకు మెదటి ప్రాధాన్యత అవకశాలను కల్పించాలని జిల్లా నాయకులు ముక్త కంఠంగా కోరారు. అలగే ప్రభుత్వాలు గర్తించిన దేవాలయాల్లో పాలకవర్గం సభ్యులుగా అవకాశాలను కల్పించాలని, అలాగే కల్యాన కట్టలో పుట్టువెంటుకలను తీస్తున్న వారికి ఉధ్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కొమురవెల్లి దేవస్థానం వద్ద నాయిబ్రహ్మణ ధర్మ సత్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు. పక్కన ఉన్న రాష్ట్రాలలో నాయిబ్రాహ్మణులకు పలు విధాలుగా ప్రభుత్వాలు ఆదుకోంటూ, ప్రభుత్వం ప్రత్యేక్షంగా పరోక్షంగా చట్టసభల్లో అవకాశాలను కూడ కల్పిస్తున్నా రని గుర్తు చేశారు. తెలంగాణలో కూడ ఇక్కడి ప్రభుత్వం తమ కులంకు ఆర్థిక భరోసాతో పాటుగా, రాజకీయంగా నామినేట్ పధవులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా నాయిబ్రాహ్మణ కులస్థులు, గ్రూపులు కాకుండా ఐక్యతతో ఒకే కులం ఒకే సంఘం ఒకే నాయకత్వం దిషగా అడుగులు వేయాలని, సమస్యల సరిష్కారానికి కృషిచేయాలని జిల్లా నాయకులు కోరారు. రాష్ట్రంలోని అనేక సంఘాలను ఒకే తాటిపైకి తీసుకరావడానికి సిద్దిపేట జిల్లా సంఘం ఆదర్శంగా నిలువడానికే, నేడు రాష్ట్ర నాయకత్వాలతో సంబందం లేకుండా స్వతంత్రంగా సిద్దిపేట జిల్లా సంఘం నిర్మాణం పూర్తి చేసినట్లు గౌరవ అధ్యక్షులు అల్వుల స్వామి, ఉపాధ్యక్షులు సింగిరాల శ్రీనివాస్, సలహాదా రులు సింగిరాల కనుకయ్యలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# వెల్దుర్తిలో దొంగల బీభత్సం...

## రూ.31వేయి నగదు, రూ.59వేల విలువల గల మద్యం బాటిళ్లు అపహరణ

**ప్రజాపక్షం/వెల్దుర్తిః** మండల కేంద్రమైన వెల్దుర్తిలో దొంగలు భీభత్సం సృష్టిం చారు. వెల్దుర్తి పట్ట ణంలోని తిరుమల



వైన్స్‌లో గుర్తు తెలియని దొంగలు చొరబడి రూ. 31వేయి నగదు, రూ. 59 వేల విలువల గల మద్యం బాటిళ్లను దొంగిలించడంతో పాటు సీసీ కెమెరాల యొక్క మానిటర్, హార్డ్ డిస్క్‌పై దుకాణంలోని మద్యంను పోసి తగలబెట్టారు. విషయంత తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగకృష్ణ, వెల్దుర్తి ఎస్ఐ నవతగౌడ్‌లు సందర్శించి పరిశీలిం చారు. అలాగే సంఘటన స్థలం వద్ద క్లూస్ టీమ్ సిబ్బంది దొంగ తనం జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించారు. అలాగే వెల్దుర్తి శివారులోని వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్ ఫార్మర్‌లోని కాపర్ వైర్లను గుర్తు తెలియని దొంగలు అపహరించారు. అలాగే వెల్దుర్తి పట్టణంలోని మూడు దుకాణాలలో చోరికి ప్రయత్నించారు. వైన్స్ యాజమానీ సురేష్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, డాక్టర్ భూక్య



రవి రాథోడ్, డాక్టర ఆవిరినేని అపర్ణ, డాక్టర్ సంజయ్, మహేంద ర్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ బాధ్యులు మాచర్ల పుల్లయ్య మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డాక్టర్స్ డేను లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహించి సేవా తత్పరులైన డాక్టర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు ఎర్రబెల్లి రాఘవరావు, పల్లెపాటి జైపాల్‌రావు, క్లబ్ కార్యదర్శి చిదు రాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్, బజ్జూరి వేణుగో పాల్, రవీందర్, పన్నీరు సారంగపాణి, కృపాకర్, గజ్జి సంతోష్‌కు మార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/చిట్యాల :** క్రీడాకారులు క్రీడలతోపాటు చదువులో కూడా ముందంజలో రాణించాలని క్రీడా స్ఫూర్తి సమాజంలో సస్సంబంధాలు ఏర్పడతాయని స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం లోని వేములపల్లి గ్రామంలో గుత్తికొండ లక్ష్మి భర్త ఓదెలు స్మార కార్థం జిల్లాస్థాయి బాల్ బ్యాట్మెంటల్ టోర్నమెంట్ నిర్వహించగా నైన్ పాక గ్రామ బ్యాట్మెంటల్ టీం ప్రథమ బహుమతి గెలుచుకోని ప్రథమ బహుమతి పొంద గా నైన్ పాక బాల్ బ్యాట్మెంటల్ టీంని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో క్రీడాకారులను ఎస్సై శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి కలిసి క్రీడాకారులను అభినందించి శాల్వలతో సన్మానం చేశారు. నక్క రవి, అందుగుల రాజు, మోహన్, వెంకటేష్, శ్రీధర్, సిరాజ్, రంజాన్, జంపన్న మరియు బాల్ బ్యాట్మెంటల్ టీం యూత్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంఎస్ వసతి గృహాలు ఏర్పాటు చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మహాదేవపూర్,కాటారం మండల కేంద్రాల్లో ఎస్ఎంఎస్ వసతి గృహాలను ఏర్పాటుచేయాలని ఎస్ఎ ఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా కలెక్టర్ రాహుల శర్మకు వినతి పత్రాన్ని అందించినట్లు రాజ్‌కుమార్ తెలిపారు.ఆయా మండలాలలో ఇంటర్,డిగ్రీ చదువు తున్న దూర ప్రాంతాల విద్యార్థులకు వసతి సౌకర్యాలు లేక ఇబ్బం దులెదుర్కొంటున్నారని అన్నారు.పేద విద్యార్థులు దూర ప్రాంతాల నుండి రాలేక ఇక్కడ వసతి గృహాలు లేకపోవంతో ఉన్నత విద్యకు దూరమౌతున్నారని అన్నారు.విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు వెల్లడించారు.